# నాకు నీళ్లంటే చచ్చేంత భయం.
# మా ఊరు పక్కనే కృష్ణవాగు.
## సంవత్సరంలో ఎనిమిది నెలల పాటు ప్రవహిస్తున్నా ఆ నీళ్లల్లో కాలు పెట్టను.

మా ఊరి పేరు ఈరారం.

మా ముత్తాతల కాలంలో విడపలపాడు నుండి నలభయి కుటుంబాల వరకు ఈరారం వచ్చి స్థిరపడిపోయారు. మా తరం కొచ్చేసరికి కుటుంబాలు నూట యాభయి వరకు పెరిగాయి. అందులో చాలామంది అటూ ఇటూ వలస వెళ్లిపోయారు. ఇరవయి అయిదు కుటుంబాలు మటుకు మిగిలాయి. చదువుకున్న వాళ్లెవరూ ఈరారంలోని ఎడారిపల్లెలో ఉండడానికి చాలా కారణాల వలన ఇష్టపడరు. ఎడారిపల్లె అంటే మాదిగ పాలెం. మూడొంతులు రైతుకూలీ పనులకు వెళ్తుంటారు. కొంతమంది పాలేర్లుగా స్థిరపడిపోయారు. నేను కాకుండా మరో ముగ్గురు కులవృత్తిలో ఉండిపోయాం.

# నీటి బీట

బి.పి.కరుణాకర్


ఎడారిపల్లె ఈరారానికి కిలోమీటరు దూరంలో ఉంది. ఈరారంలో వెయ్యిన్నర గడప ఉంటుంది. ఊరుకు కరంటు ఉంది. మంచినీటి సదుపాయం ఉంది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉంది. జిల్లా పరిషత్ హైస్కూలుంది. మేముంటున్న ఎడారిపల్లెకు కరంటు లేదు. సరయిన రోడ్డుల్లేవు. వర్షాకాలం వస్తే కాలు తీసి కాలు పెట్టడం కష్టమయిపోతుంటుంది. ప్రాథమికోన్నత పాఠశాల ఉంది కాని టీచర్లుండరు. మా బాధలు తెలియచేసుకుంటూ ఎన్నో అర్జీలు పెట్టుకున్నాం. మా అర్జీలు గాలికి ఎగిరిపోతాయనుకుంటాను, ఎవరూ పట్టించుకోరు. ఎన్నికల సమయంలో మేం అట్టేమంది లేకపోవడం వలనేమో, దూరంగానే ఉంచుతారు. అంతెందుకు, మా వాళ్లకెవరికయినా బావుండక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్తే అందరికీ, అవసరమయితే, ఇంజక్షన్లిచ్చే నర్సమ్మ మమ్మల్ని ముట్టుకోదు. ఆయాచేత ఇప్పిస్తుంది. అభిజాత్యానికి గురవని రోజుండదు.

ఈరారానికి దగ్గర ఊరు నర్సాయిపేట. మాకు కావల్సినవి నర్సాయిపేట నుండి తెచ్చుకుంటాం. మా చుట్టుపక్కల చాలా గ్రామాలకు నర్సాయిపేట వ్యాపారకేంద్రం. మూడు జూనియర్ కాలేజిలు, రెండు ప్రయివేటు, ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజిలున్నాయి. రెడ్ల శాతం తక్కువ ఉన్నా వాళ్లు ఇంజనీరింగు కాలేజి పెట్టబోతున్నారనే వదంతితో ఊరు పెద్ద టౌనుగా విస్తరిస్తోంది. ఈరారానికి నర్సాయిపేటకు మధ్య కృష్ణపాయ ఉంది. ఎండాకాలంలో తప్ప ఆ పాయ ఎండిపోవడం అంటూ ఉండదు. నీళ్లతో ఎప్పుడూ నిండుగా ఉంటుంది. నర్సాయిపేట వెళ్లాలంటే రెండే రెండు మార్గాలు. ఒకటి బస్సు. అది చుట్టూ తిరిగివెళ్తుంది. దాదాపు నాలుగు గంటల ప్రయాణం. రెండు లాంచి. అరగంటలో వెళ్లిపోవచ్చు. రెండు లాంచిలు ఉన్నాయి. నాలుగయిదు ట్రిప్పులు వేస్తుంటారు. వారంలో ఆదివారం తప్ప నర్సాయిపేట నా వృత్తి నిమిత్తం వెళ్లాలి. ఒకప్పుడు బస్స్టాండు పక్కనే చిన్న టెంటులాటిది వేసుకుని చెప్పులు బాగు చేస్తుండేవాడిని. నేను చెప్పులు కుట్టడం మా పిల్లలకు నచ్చలేదు. నాకు అది తప్ప వేరేపని చాతకాదు. ఆ పని చేస్తూనే ఎంతో కష్టపడి నా పిల్లలకు చదువులు చెప్పించి పయికి తీసుకువచ్చాను. ఒకడు దుబాయి వెళ్లాడు. రెండోవాడు రెవెన్యూ డిపార్టుమెంటులో చేరాడు. వాళ్లిద్దరిచ్చిన డబ్బుతో చెప్పుల రిపేరుషాపు మూసేసి చెప్పులు, బూట్లు అమ్మే దుకాణం తెరిచాను. యాభయి వేల వరకు అయింది. మరో



యాభయి వేలు పెట్టి రెండెకరాల భూమి కొన్నాను. నా జీవితం ఒక గాడిలో పడింది. వారానికో పది రోజులకొకసారో గుంటూరు నుండి చెప్పులు తెప్పిస్తుంటాను. ఆడవాళ్ల చెప్పులు ఎక్కువ అమ్ముడవుతుంటాయి. ఈ మధ్యే బూట్ల అమ్మకం ఎక్కువ అయింది. చెప్పులు రిపేరు చేయడానికి నా షాపులోనే ఒక మూల ఒకతన్ని రోజు కూలీకి పెట్టుకున్నాను. అన్ని ఖర్చులు పోను రోజుకు మూడు వందల యాభయి రూపాయల వరకు మిగులుతుంది. నా వేషంలో మార్పు వచ్చింది. పంచ బదులు పంట్లాం తొడగడం మొదలెట్టాను. చొక్కాల బదులు టీ షర్టులు వేయడం సాగించాను. చుట్టలు తాగడం మానేసి సిగరెట్లలోకి దిగాను. రోజూ గడ్డం గీయడం అలవాటు చేసుకున్నాను. మాటల్లో మర్యాదా మన్ననా మొదటినుండి ఉంది. నేను మునుపటి మనిషిని కాదు. నా దృష్టి అంతా వ్యాపారం మీద మళ్లేసరికి పుంజుకోసాగాను.

రెండు నెలల కిందట మునుస్వామి నా షాపుకు వచ్చాడు. అతను నా ఈడువాడు. మా ఊరువాడు. ఏడో తరగతి వరకు కలిసి చదువుకున్నాం. చాలా సంవత్సరాలు



TERED



సర్పంచ్‌గా ఉండి జిల్లా స్థాయికి ఎదిగాడు. ఒకప్పుడు ఇద్దరం కలిసి కమ్యూనిస్టు ఉద్యమాల్లో ఎర్రజండాలు పట్టుకు తిరిగాం. పోలీసు లాఠీదెబ్బలు నాకు తగిలేవి. అతను తప్పించుకునేవాడు. కులంబట్టి పోలీసుల దెబ్బలుండేవి. న్యాయంలోనే కాదు, అన్యాయంలోనూ కుల పట్టింపులు ఉంటాయని అప్పటివరకు నాకు తెలియదు. జండాలు మా చేతికిచ్చి పెత్తనం అతనూ, తనవాళ్ల చేతుల్లో ఉంచుకునేవాళ్లు. ఆ పల్లకి మోయలేక బయటకు వచ్చేశాను. నాతో పాటు మా వాళ్లు కూడా బయటకు వచ్చేశారు. మాలో ముగ్గురు నలుగురు అన్నల్లో చేరారు. బతికున్నారో, ఎన్‌కౌంటర్‌లకు బలయి పోయారో తెలియదు. పోలీసు ఎన్‌కౌంటర్‌లో చనిపోయేది బడుగు వర్గాలవాళ్లే. స్మారక స్థూపాలకు నోచుకోరు. అన్నలు లేపేసే పోలీసు వాళ్లలో ఎక్కువమంది బడుగువర్గాలకు చెందినవాళ్లే ఉంటారు.

ఇప్పుడు మునుస్వామితో మునుపటంత సాన్నిహిత్యం లేదు. ఎదురయినప్పుడు పలకరింపుగా తెచ్చిపెట్టుకుని నవ్వుతూ తలూ పడంతో ఆగిపోతుంది. మునుస్వామి నా షాపుకు వచ్చినప్పుడు నాలుగు అయి ఉంటుంది. అయిదున్నర అయితేగాని షాపులోకి జనం రాక మొదలవదు. షాపులో నేనొక్కడినే ఉన్నాను. నా దగ్గర పని చేసేతను టీ తీసుకురావడానికి మునుస్వామి రాకమునుపే వెళ్లాడు.

అతను షాపులోకి వచ్చీ రాగానే తన కుడికాలి చెప్పు నా ముందుకు నెడుతూ, "తెగింది. కుట్టిపెట్టు" అన్నాడు.

చూసి, "అంగుటం తెగింది. కుట్లు వేసినా మళ్లీ పోతుంది. కొత్తవి కొనుక్కోకూడదూ?" అన్నాను.

ఎంచాతనో అతను సీరియస్ అయి, "నీ బోడి సలహా అడిగా నట్రా?" అన్నాడు.

దరిమిలా ఎవరూ నన్ను 'అరే' అని పిలవడం లేదు. మనసు చివుక్కుమంది. "రెండు నిమిషాలు ఆగరా. పనికుర్రాడు వచ్చి కుట్టిస్తాడు" అన్నాను.

నేనతన్ని 'అరే' అంటానని అతనూహించి ఉండడు.

"నువ్వు కుట్టొచ్చు కదా. మాదిగోడివే కదా?" కోపంగా అన్నాడు.

నర్సాయిపేటలో కాదు కాని ఈరారంలో కొద్దిమంది తెలిసి కూడా 'నువ్వు మాదిగోడివి కదూ?' అడుగుతుంటారు. నా మటుకు నేను నా కులాన్ని చెప్పుకోడానికి సిగ్గుపడను.

"మాదిగనే. ఇప్పుడు చెప్పులు కుట్టడం లేదు" అన్నాను. మునుస్వామితో గొడవ పడడం నాకు ఇష్టంలేదు.

అతని ముఖం జేవురించింది. "నీ షాపు ఇక్కడ ఉండాలా, వద్దా?" అరుస్తున్నట్టుగా అన్నాడు.

"తీసేయిస్తావా?"

చిటికలు వేస్తూ, "అయిదు నిమిషాల్లో" అన్నాడు.

నా మనసు కుతకుతలాడుతోంది. అతను నాతో పోట్లాట పెట్టు కోడానికే వచ్చి ఉంటాడా? ఈ గొడవ చిలికి చిలికి పెద్దదవ్వడం నాకు ఇష్టంలేదు. అతను రెండు నిమిషాలు మాట్లాడకుండా ఉండే సరికి గొడవ సమసిపోయిందనుకున్నాను. కాలేదు. అతని కాలు నా మీదకు లేచింది. అంతకు దిగుతాడని నేను ఊహించలేదు. తల పక్కకు లాక్కుని తప్పించుకుని ఉండకపోతే చెప్పుతో ఉన్న కాలు నా ముఖం మీద పడుండేది. నాకు ఊహ తెలిసి ఎవరూ నా ముఖం మీద కాలు వేయలేదు. అతను ఎప్పటి నుండి నా మీద కోపం పెంచుకుంటున్నాడో? చటుక్కున బల్లమీదున్న గొడ్లచర్మం కోసే కత్తి అందుకుని, "రేయ్, కాలు తెగుద్ది. పిచ్చి పిచ్చి వేషాలేసా వంటే చంపి పోగులు పెడతాను. ఏమనుకున్నావో?" కోపంగా అని కత్తితో కాలు అవతలకు నెట్టేసరికి కింద పడబోయి కుర్చీ పట్టుకుని నిలదొక్కుకున్నాడు.

ముఖానికి చెమటలు పడుతుంటే కండవాతో ముఖం తుడుచు కుంటూ, 'ఈ రిజర్వేషన్లు వచ్చాక మీ ఒళ్లు బలిసిపోతున్నాయిరా" అంటూ బూతుమాట ఉపయోగించాడు.


"రేయ్, ఇప్పుడు నువ్వన్న మాటలకు నీ మీద కేసు పెట్టొచ్చు. పెట్టేదా? నా ఒళ్లు బలిసిపోడానికి నీ దగ్గర ఏం తిన్నానురా?" లేచి వీరాస్వామి దగ్గరకు వచ్చాను. నా మాటలకు భయపడ్డాడో లేక నా చేతిలో ఉన్న కొడవలికి భయపడ్డాడో చెప్పు కుట్టించుకోకుండా వెళ్లి పోయాడు. వాళ్ల వాళ్లను నలుగురయిదుగురుని వేసుకొని వచ్చి మళ్లీ గొడవ పెట్టుకుంటాడేమోనని గంట వరకు ఎదురుచూశాను.

ఇప్పుడు మునుస్వామితో మునుపటంత సాన్నిహిత్యం లేదు. ఎదురయినప్పుడు పలకరింపుగా తెచ్చిపెట్టుకుని నవ్వుతూ తలూపడంతో ఆగిపోతుంది. మునుస్వామి నా షాపుకు వచ్చినప్పుడు నాలుగు అయి ఉంటుంది. అయిదున్నర అయితేగాని షాపులోకి జనం రాక మొదలవదు. షాపులో నేనొక్కడినే ఉన్నాను. నా దగ్గర పని చేసేతను టీ తీసుకురావడానికి మునుస్వామి రాకమునుపే వెళ్లాడు.

రాలేదు. నా జాగ్రత్తలో నేనుండడం మంచి దని నాకు తెలిసిన లాయరుతో పోలీసు స్టేషనుకు వెళ్లి కంప్లెయింట్ రాసిచ్చాను.

ఈ రెండు నెలల్లో ఒకరికొకరం తటస్థపడ లేదు. ఈ మధ్యలో అతన్ని పోలీసులు పిలి చారో, లేదో తెలియదు. అతనితో చాలా దగ్గరగా మెలిగినవాడిని కాబట్టి అతని తత్వం నాకు బాగా తెలుసు. ఏమీ లేనట్టు గమ్ముగా ఉన్నట్టు కనిపించినా ఎప్పుడో దెబ్బతీసి తన కక్ష తీర్చుకుంటాడు. ఏమీ కాదన్న పిచ్చి ధైర్యం నాకుంది.

చివరకు ఈరోజు నేను రేవుకు చేరుకునే సరికి గురవయ్య లాంచి గుంజకు కట్టేసి ఉంది. రిపేరుకు వచ్చినట్టుంది. చుట్టుపక్కల గురవయ్య కనిపిస్తాడేమోనని చూశాను.



సగం దూరం వచ్చి ఉంటాం. నీళ్ల వంక చూస్తూ ఏదో ఆలోచిస్తున్న నా కుడిభుజం మీద చేయి పడేసరికి తేరుకుని వెనక్కి తిరిగి చూశారు. కొండలరావు! అతను నా చేయి అందుకుని నా చేతిలో రెండు వది రూపాయల నోట్లు పెట్టి "దిగిపో" అన్నాడు. అతని మాట అతని చేయంత చల్లగా, బలంగా ఉంది.

కనబడలేదు. రెండో లాంచి కొండలరావుది. అతని అక్కను మునుస్వామి ఉంచుకున్నాడు. కొండలరావు నాకు తెలుసు. నేను అతనికి తెలుసు. మాకు ఎటువంటి శతృత్వం లేదు. నాకూ మునుస్వామికి జరిగిన తగాదా నేను ఎవరికీ చెప్పలేదు. అతను చెప్పుకుని ఉంటాడని నేననుకోను. నా మీద కోపం మటుకు పోయి ఉండదు.

కొండలరావు దగ్గరకు వచ్చి, "నరసాయిపేట వెళ్లాలి" అన్నాను.

"గురవయ్యకు ఎంతిచ్చేవాడివి?" అడిగాడు.

"అయిదు రూపాయలు"

"ఇరవయి అవుద్ది"

ఇంకో పది ఎక్కువ చెప్పినా కాదనేవాడిని కాదు. బస్సు చాలా సమయం తీసుకుంటుంది. లాంచి తప్ప నాకు వేరే దారి లేదు. నాలుగు సంవత్సరాల కిందట వంతెన సగం కట్టి ఎంచాతనో పూర్తి చేయలేదు. ఎండాకాలమయి ఉంటే నీళ్లుండవు కాబట్టి నడుచుకుంటూ వెళ్లిపోయేవాడిని కొండలరావుతో ఇబ్బంది ఏమిటంటే పాసింజర్లను ఎక్కించుకోవడం, ఎక్కించుకోకపోవడం అతని ఇష్టాయిష్టాల మీద ఆధారపడి ఉంటుంది. మనిషి మాటలే కాదు; చేష్టలు కూడా కరుకుగా ఉంటాయి. చూడడానికి గుడ్డలేసుకున్న దున్నపోతులా ఉంటాడు.

ఇరవయి రూపాయిలిచ్చి లాంచి ఎక్కాను. గురవయ్య లాంచి మూల పడడంతో కొండలరావు లాంచి నిండిపోయింది. లాంచి కదలబోతుండగా మునుస్వామి పరుగెత్తుకుంటూ వచ్చి ఎక్కి ముందుకు వెళ్లి కూర్చున్నాడు. ఎక్కేప్పుడు నన్నతను చూశాడు.

లాంచి బయల్దేరింది. ఎగువన వర్షాలు బాగా కురవడం వలన నీటి ప్రవాహం ఉధృతంగానే ఉంది. గాలి విసురుగా వీస్తోంది. లాంచి మెల్లగా నడుస్తోంది.

సగం దూరం వచ్చి ఉంటాం. నీళ్ల వంక చూస్తూ ఏదో ఆలోచిస్తున్న నా కుడిభుజం మీద చేయి పడేసరికి తేరుకుని వెనక్కి తిరిగి చూశారు. కొండలరావు! అతను నా చేయి అందుకుని నా చేతిలో రెండు వది రూపాయల నోట్లు పెట్టి "దిగిపో" అన్నాడు. అతని మాట అతని చేయంత చల్లగా, బలంగా ఉంది.

తెచ్చిపెట్టుకుని నవ్వి, "నీట్లోనా?" అడిగాను.

"ఆ" ముఖం రాయిలా అవుతోంది.

నా మనసు కీడు శంకిస్తోంది. నా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలెట్టింది. అతను నాతో పరాచికాలు ఆడడం లేదు.

"నిన్నడిగే ఎక్కాను కదా?" నా కంఠస్వరం నాకే కొత్తగా ధ్వనించింది.

"తల్లితోడు. నీ మీద నాకు కోపం లేదు. నువ్వీ లాంచిలో రావడం మా బావ మునుస్వామికి ఎంతమాత్రం ఇష్టం లేదనుకుంటాను, దించేయమంటున్నాడు. తల్లితోడు. ఈ పని నాకు ఇష్టంలేదు..."

లాంచికి అటు చివర మునుస్వామి కూర్చుని నీళ్లలోకి చూస్తున్నాడు. నేను చనిపోతే అది ప్రమాదవశాత్తూ జరిగిన మరణం అవుతుంది. అతని చేతులు శుభ్రంగానే ఉంటాయి. అతని ఎత్తుకు నేను బలవ్వబోతున్నాను. నేను బతకాలంటే ఒకటే మార్గం. సరాసరి అతని దగ్గరకు వెళ్లి అందరూ చూస్తుండగా అతని కాళ్లు పట్టుకుని రెండు నెలల కిందట నా షాపులో జరిగిన సంఘటనకు క్షమించమని అడగాలి. చచ్చిపోతాను కాని ఆ పని చేయను గాక చేయను.

"మా బావతో మాట్లాడాలని ఉందా?"

"లేదు" తల అడ్డంగా ఆడించాను.

"మరి ఆలస్యం ఎందుకు, దూకు".

నేను కాదూ కూడదంటే కొండలరావు నన్ను ఎత్తి కృష్ణలో విసిరేట్టు ఉన్నాడు. కూర్చున్నవాళ్లెవరూ సాక్ష్యం చెబుతారని నేను అనుకోను.

"కొండలరావూ, నాదో మాట వింటావా?"

"చెప్పు". నా భుజం మీదున్న అతని చేయి బిగుసుకుపోతోంది. ఎవరి దృష్టీ మా మీద లేదు.

"నాకు ఈత రాదయ్యా" నాకు ఏడుపు ఒక్కటే తక్కువ.

"దానికి నేనేం చేసేది? బతుకుతావో, చస్తావో నాకు తెలియదు..." అని అమాంతంగా నన్ను ఎత్తి నీళ్లల్లోకి విసిరేశాడు. నీళ్లలో మునుగుతోంటే నా పని అయిపోయిందనే అనుకున్నాను. ప్రవాహంలో కొట్టుకుపోతూ ఒక మునక వేశాను. కొండలరావు చేతులు కట్టుకుని నా వంకే చూస్తున్నాడు. తల్లితోడు. ఎక్కడలేని ధైర్యం తెచ్చుకుని ప్రవాహం వాలుగా కొట్టుకుపోతూ మునిగిపోకుండా కాళ్లూ చేతులతో నీళ్లను బలంగా కొట్టడం మొదలుపెట్టాను. కళ్లల్లోకి నీళ్లు వెళ్తున్నాయి. కొంతదూరం వెళ్లాక గ్రహించాను. నాకు ఈత వచ్చింది. ఈదుతున్నాను. మునిగిపోలేదు. ఈత ఇంత తేలికని తెలిసి ఉంటే ఎప్పుడో నేర్చుకుని ఉండేవాడిని.

ఇప్పుడు

నాకు నీళ్లంటే భయం లేదు.

## రచయితలకు సూచనలు!

* మీ రచనలను కాగితాలకు ఒకవైపున మాత్రమే రాయాలి.
* జిరాక్స్ కాపీలను పరిశీలనకు స్వీకరించలేం.
* మీ రచనతోపాటు పూర్తి అడ్రసు రాయాలి. పిన్‌కోడ్ నెంబరు తప్పనిసరిగా ఉండాలి. ఈమెయిల్ వుంటే రాయండి.
* అనువాద రచనలకి మూల రచయిత అనుమతి పత్రం జతచేయాలి.
* మీ రచన ఇదివరకు ఎప్పుడూ, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదన్న హామీపత్రం జతపరచాలి.
* ప్రచురించని రచనల్ని తిరిగి పొందాలనుకునేవారు తగినంత పోస్టేజీ స్టాంపులు అంటించిన సెల్ఫ్ అడ్రసు కవరు విధిగా జతపరచాలి.
* రచనల ప్రచురణకు సంబంధించి ఫోన్‌లో ఎలాంటి సంప్రదింపులకు తావులేదు.
* ఆరోగ్యకరమయిన హాస్య, వ్యంగ్య రచనలకి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.

మీ రచనలు పంపించవలసిన చిరునామా:

**ఆదివారం వార్త,**
ఎడిటర్
'వార్త' తెలుగు దినపత్రిక,
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500 080